“నిశ్చయంగా అల్లాహ్ తన దాసులపట్ల, ఈ స్త్రీ తన బిడ్డ పట్ల ఉన్నదానికంటే ఎక్కువ దయ మరియు కరుణ గలవాడు.”

ఉమర్ ఇబ్న్ అల్ ఖత్తాబ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన: “కొంతమంది ‘సబ్’యీ’ లు (యుద్ధములో బందీలుగా పట్టుబడ్డ స్త్రీలు మరియు పిల్లలు – వీరు “సబ్’యీ” అనబడతారు. మగ యుద్ధ ఖైదీలను సాధారణంగా ‘అసీర్’ سيرِ

َ

أ అంటారు) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందు
ప్రవేశపెట్టబడినారు. వారిలో ఒక స్త్రీ ఒక శిశువుకు తన రొమ్మును పితుకుతూ పాలు త్రాపిస్తూ కనిపించింది. బందీలలో ఏ శిశువు కనిపించినా ఆమె అదే విధంగా ఆ శిశువును తీసుకుని, తన చాతీని నొక్కిపట్టి, తన రొమ్మును పితుకుతూ ఆ శిశువుకు పాలు త్రాపిస్తున్నది. అది చూసి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మాతో ఇలా అన్నారు: “ఈ స్త్రీ తన బిడ్డను అగ్నిలో పడవేస్తుందని మీరు అనుకుంటున్నారా?” దానికి మేము: “లేదు, ఆమె తన శిశువును అగ్నిలో విసిరివేయకుండా నిరోధించగలిగితే, ఆమె (నిశ్చయంగా) విసిరివేయదు” అన్నాము. అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం: “నిశ్చయంగా
అల్లాహ్ తన దాసులపట్ల, ఈ స్త్రీ తన బిడ్డ పట్ల ఉన్నదానికంటే ఎక్కువ దయ మరియు కరుణ గలవాడు.”
[ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

హవాజిన్ తెగకు చెందిన బందీలను ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వద్దకు తీసుకువచ్చారు. వారిలో ఒక స్త్రీ తన బిడ్డ కోసం వెతుకుతోంది. ఆమె తన రొమ్ములలో పాలు నిండిపోయి బాధ కలిగిస్తూ ఉండడం వల్ల, ఆమెకు ఎవరైనా పసిబిడ్డ కనపడితే చాలు అతన్ని చేతుల్లోనికి తీసుకుని అతనికి పాలిస్తున్నది. తరువాత బందీలలో తన సొంత బిడ్డను ఆమె కనుగొన్నది, అంతే ఆమె ఉప్పొంగిన ప్రేమ, దయ, కరుణతో అతన్ని తీసుకొని, తన ఛాతీకి హత్తుకుని, ఆ బాలునికి పాలిచ్చింది. అది చూసి ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం తన సహచరులతో ఇలా అన్నారు: “మీ అభిప్రాయం ఏమిటి - ఈ స్త్రీ తన బిడ్డను అగ్నిలోనికి విసిరివేయగలదని అనుకుంటున్నారా?” దానికి మేము: “ఆమె తన ఇష్టపూర్వకంగా ఎన్నటికీ విసిరివేయదు” అన్నాము. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: “ఈ స్త్రీ తన బిడ్డ పట్ల కనికరం చూపే దానికంటే అల్లాహ్ తన ముస్లిం దాసుల పట్ల ఎక్కువ దయ, కనికరం గలవాడు”.

http://sunnah.global/hadeeth/te/show/10095